# హిరణ్యగర్భ సూక్తము

## నారాయణ

శ్రీ సీతారామ సేవా సదన్
తమ్మచెరువు కట్ట, మంథని – **505184**
జిల్లా: పెద్దపల్లి, తెలంగాణ.
Ph: 8096024731

# హిరణ్యగర్భ సూక్తము

## తెలుగు చేత: నారాయణ

శ్రీ సీతారామ సేవా సదన్
తమ్మచెరువు కట్ట, మంథని – **505184**
జిల్లా: పెద్దపల్లి, తెలంగాణ. **Ph: 8096024731**

# హిరణ్యగర్భ సూక్తము

## తెలుగు చేత: నారాయణ

మొదటి ముద్రణ: సర్వజిత్ నామ సంవత్సర విజయదశమి **(21-10-2007)**

అమూల్యము

డి.టి.పి: కొల్లారపు సాయికృష్ణ



ప్రచురణ:

శ్రీ సీతారామ సేవా సదన్

తమ్మచెరువు కట్ట, మంథని – **505184.**

జిలా: పెద్దపల్లి, తెలంగాణ. **Ph: 8096024731**

ముద్రణ:

సత్యనారాయణ ప్రింటర్స్, **H.NO: 4-6-143/144,**

తిలక్ రోడ్, కరీంనగర్ – **505001.** తెలంగాణ.

ఓం

# హిరణ్యగర్భ సూక్తం

# ఋగ్వేదము 10 – 121

# ఋషిః హిరణ్యగర్భ ప్రజాపత్య

1. హిరణ్యగర్భః సమవర్తతాగ్రే భూతస్య జాతః పతిరేక ఆసీత్.
స దాధార పృథివీం ద్యాముతేమాం కస్మై దేవాయ హవిషా విధేమ .. 10.121.01

1. హిరణ్యగర్భుండెవ్వడు, మొట్టమొదలు వర్తిల్లెనెవ్వడు
భూతముల మూలంబెవ్వడు, ఏకైకపతియై ఆసీనుండయ్యె నెవ్వడు
పృథివిని ధరించెనెవ్వడు, ఆకాశమును భరించెనెవ్వడు
దేవుండెవ్వడు, ఎవ్వనికి హవిస్సులు విధియింతు నేను!

2. య ఆత్మదా బలదా యస్య విశ్వ ఉపాసతే ప్రశిషం యస్య దేవాః.
యస్య ఛాయామృతం యస్య మృత్యుః కస్మై దేవాయ హవిషా విధేమ .. 10.121.02

2. ఆత్మను, బలమును ప్రసాదించెనెవ్వడు
నెవ్వని విశ్వములుపాసించు, దేవతలు కొలుతురెవ్వరిని
ఎవ్వని ఛాయ అమృతమ్ము, ఎవ్వని ఛాయ మృత్యువు
దేవుండెవ్వడు, ఎవ్వనికి హవిస్సులు విధియింతు నేను!

3. యః ప్రాణతో నిమిషతో మహిత్వైక ఇద్రాజా జగతో బభూవ.
య ఈశే అస్య ద్విపదశ్చతుష్పదః కస్మై దేవాయ హవిషా విధేమ .. 10.121.03

3. ప్రాణముల కల్గించె నెవ్వడు, చూపుల నిచ్చె నెవ్వడు
తన మహత్త్వము వల్ల ఏకైక జగత్పతినయ్యె నెవ్వడు
ద్విపదుల, చతుష్పదుల ఈశుండయ్యె నెవ్వడు
దేవుండెవ్వడు, ఎవ్వనికి హవిస్సులు విధియింతు నేను!

4. యస్యేమే హిమవంతో మహిత్వా యస్య సముద్రం రసయా సహాహుః.
యస్యేమాః ప్రదిశో యస్య బాహూ కస్మై దేవాయ హవిషా విధేమ .. 10.121.04

4. ఎవ్వని వలన హిమవత్పర్వతములుద్భవిల్లె
నదీనదములు సముద్రములెవ్వాని సంపదలు
దిక్పాలకుడై తన చేతులచే జగముల రక్షించునెవ్వడు
దేవుండెవ్వడు, ఎవ్వనికి హవిస్సులు విధియింతు నేను!

5. యేన ద్యౌరుగ్రా పృథివీ చ దృళ్హా యేన స్వః స్తభితం యేన నాకః.
యో అంతరిక్షే రజసో విమానః కస్మై దేవాయ హవిషా విధేమ .. 10.121.05

5. ఎవ్వడు ఆకాశమును ఉగ్రముచేసె, పృథివిని ఘనముగ చేసె
ఎవ్వడు స్వర్గమును, సూర్యమండలమును స్థాపనచేసె
ఎవ్వడు అంతరిక్షమును జలమును నిలిపియుంచె
దేవుండెవ్వడు, ఎవ్వనికి హవిస్సులు విధియింతు నేను!

6. యం క్రందసీ అవసా తస్తభానే అభ్యైక్షేతాం మనసా రేజమానే.
యత్రాధి సూర ఉదితో విభాతి కస్మై దేవాయ హవిషా విధేమ .. 10.121.06

6. భువి, దివులు నిలబెట్టి కాపాడెనెవ్వడు
తేజముగ వెలిగించి వాటికి మనస్సునిచ్చె నెవ్వడు
సూర్యుని ఉదింప జేసి బాగుగ వెలిగించెనెవ్వడు
దేవుండెవ్వడు, ఎవ్వనికి హవిస్సులు విధియింతు నేను!

7. ఆపో హ యద్బృహతీర్విశ్వమాయన్గర్భం దధానా జనయంతీరగ్నిం.
తతో దేవానాం సమవర్తతాసురేకః కస్మై దేవాయ హవిషా విధేమ .. 10.121.07

7. అనేక జలములు విశ్వమున విస్తరింపజేసెనెవ్వడు
వాటి నుండి అగ్నిని జనియింపజేసెనెవ్వడు
అపుడు దేవతల ఒక ఊపిరిని కల్గించెనెవ్వడు
దేవుండెవ్వడు, ఎవ్వనికి హవిస్సులు విధియింతు నేను!

8. యశ్చిదాపో మహినా పర్యపశ్యద్దక్షం దధానా జనయంతీర్యజ్ఞం.
యో దేవేష్వధి దేవ ఏక ఆసీత్కస్మై దేవాయ హవిషా విధేమ .. 10.121.08

8. ఎవ్వడు ఆపముల తన మహిమన జమ చేసియుంచె
వాటి యందు యజ్ఞజనన సృజన శక్తి ఇమిడించె నెవ్వడు
దేవతలందరికి దేవుండెవ్వడు పరమ పూజ్యుండెవ్వడు
దేవుండెవ్వడు, ఎవ్వనికి హవిస్సులు విధియింతు నేను!

9. మా నో హింసీజ్జనితా యః పృథివ్యా యో వా దివం సత్యధర్మా జజాన.
యశ్చాపశ్చంద్రా బృహతీర్జజాన కస్మై దేవాయ హవిషా విధేమ .. 10.121.09

9. మా ఆపదలు తీర్చునెవ్వడు పృథివికి జనకుండెవ్వడు
సత్యధర్మములకు సదా సంరక్షకుండెవ్వడు
ఆనందమయ అనేక జలముల జనియింపచేసెనెవ్వడు
దేవుండెవ్వడు, ఎవ్వనికి హవిస్సులు విధియింతు నేను!

10. ప్రజాపతే న త్వదేతాన్యన్యో విశ్వా జాతాని పరి తా బభూవ.
యత్కామాస్తే జుహుమస్తన్నో అస్తు వయం స్యామ పతయో రయీణాం .. 10.121.10

10. ఓ! ప్రజాపతి నీకు దక్క అన్యులు వీటినన్నిటి సృష్టించలేరు
ఓయీ! సృష్టి, స్థితి, లయములకు పరమధామంబు నీవు
మాకందరికి శుభము నీవు కల్గింతుగాక
ప్రజలందరు నీ అనుగ్రహమున సుఖముంద్రుగాక!

పోతనామాత్యుని మధురకవితలో వేదామృతము ఎలా ప్రవహిస్తుందో చూడండి:
పోతన పద్యము:

ఎవ్వనిచే జనించు జగమెవ్వని లోపలనుండు లీనమై
ఎవ్వని యందుడిందు బరమేశ్వరుడెవ్వడు మూలకారణం
బెవ్వడనాదిమధ్యలయు డెవ్వడు సర్వము దానయైన వా
డెవ్వడు వాని నాత్మభవునీశ్వరునే శరణంబు వేడెదన్ (శ్రీమదాంధ్ర భాగవతము VIII – 73)

ఓం శాంతి! శాంతిః శాంతిః శాంతిః